[*Note.*—**An asterisk (*) at the commencement of a speech indicates revision by the Member.**]

II.—PROCEDURE *RE* APPROPRIATION BILLS.

THE DEPUTY CHAIRMAN :—" Question time is over. The Hon. Sri B. Gopala Reddi will now make a statement."

THE HON. SRI B. GOPALA REDDI :—" Sir, with regard to the point raised by Mr. Ibrahim the other day I wish to make the position clear to hon. Members. Last Monday Mr. K. T. M. Ahmed Ibrahim raised the question as to the procedure to be followed in connexion with the budget under the new constitution. I stated in that connexion that by virtue of an order issued by the President of India, the old procedure would be followed this year. The order issued by the President is entitled 'The Constitution (Removal of Difficulties) Order No. III' and was issued on the 26th January 1950. Among other provisions, this Order inserts a new article 390-A in the Constitution, which reads as follows :—

'If in respect of the said financial year (i.e. the financial year ending on the 31st of March 1950) further expenditure from revenues of a State specified in Part A of the First Schedule becomes necessary over and above the expenditure theretofore authorized for that year, the Governor of the State shall cause to be laid before the House or Houses of the Legislature of the State, a supplementary statement showing the estimated amount of that expenditure, and the provisions of Sections 78, 79 and 80 of the Government of India Act, 1935, shall subject to necessary modifications have effect in relation to that statement and that sxpenditure as they would have had effect in relation to the annual financial statement and expenditure mentioned therein if this Constitution had not come into force.'

" It will be seen that this Order specifically covers the expenditure incurred or to be incurred before the 31st March 1950 and will apply to supplementary grants to be moved this year. It does not cover any action to be taken during this year in respect of appropriation of money for the next financial year, 1950-51. Accordingly with reference to the provisions of article 204 of the New Constitution, an Appropriation Bill will be introduced in the Legislature as soon as the grants have been made by the Legislative Assembly. This Bill which will be a money Bill will be introduced in the Legislative Assembly first on the 29th March 1950 and it is expected to be passed by the Assembly on the same day. The Bill will be only a formal one, as article 204 (2) of the New Constitution prohibits the proposal of amendments which will have the effect of varying the amount or altering the destination of any grant.

" The Bill as passed by the Assembly will be introduced in the Legislative Council on the 30th March 1950 and it is expected to be passed the same day.

" The assent of the Legislative Council will be conveyed to the Legislative Assembly on the 31st March 1950.

" It is expected that His Excellency the Governor will be able to sign the Bill as passed by the Legislature also on the same day, 31st March 1950.

[Sri B. Gopala Reddi] [8th March 1950

" Therefore the statement that I made the other day is not quite correct and the Bill will come back to the Council on 30th March."

DR. V. K. JOHN :—" We are obliged to you, Sir, as we will have a chance of discussion once again."

SRI B. BHIMA RAO :—" I do not think so. We cannot change a comma or a fullstop."

III.—GENERAL DISCUSSION OF THE BUDGET FOR THE YEAR 1950-51.

11-15 a.m. SRI C. VEERABHADRA RAO :—" ఉపాధ్యక్షా, సంవత్సరమునకు ఒకసారి ప్రభుత్వమువారు ఈ శాసన సభలో బడ్జెటును ప్రవేశపెట్టడం దానిపైన సభ్యులు తమ అభిప్రాయములను ప్రభుత్వమువారికి తెలియజేయడం, ప్రజలయొక్క అవసరములేమో ప్రభుత్వంవారి దృష్టికి తేవడం, సంవత్సరానంతమందు చూచినట్లయితే సభ్యులు చెప్పిన విషయములలో చాలావరకు పనులు జరుగకపోవడం జరుగుతున్నది. అయితే ఇప్పుడు మనకు సంపూర్ణ స్వాతంత్ర్యము వచ్చినది కనుక ఈ బడ్జెటుపై మాట్లాడిన విషయములపై ఇదివరకటివలెకాక ఎక్కువ శ్రద్ధ చూపుతారని ఆశిస్తున్నాను.

" ఈనాడు ప్రజా సామాన్యాన్ని కంట్రోల్సు విధానము అనేక యిబ్బందులకు గురి కావిస్తున్నది. ప్రతివారు వారికి కావలసినన్ని బియ్యము దొరుకక బాధపడుతున్నారు. ప్రభుత్వంవారు ఇప్పించే కొద్దిపాటి రేషన్ బియ్యము ఎవరికీ సరిపోవు. ఈమధ్య ఆహార శాఖ మంత్రిగారు మా విశాఖపట్టణం జిల్లా వచ్చినపుడు మేము కొన్ని సలహాలు చేసియున్నాము. విశాఖపట్టణం జిల్లా కొరత జిల్లాలలో ఒకటి. మా జిల్లాకు పక్కన ఉన్నటువంటి తూర్పు గోదావరి మొదలైన జిల్లాలు మిగులు జిల్లాలు. కాబట్టి సమీపంగా ఉన్నటువంటి రెండు, మూడు జిల్లాలను కలసి ఒక Zone గా ఏర్పాటు చేసి ఒక జిల్లాలోనుంచి మరొక జిల్లాలోనికి ఆహార ధాన్యాలు తీసుకొనిపోవుటకు అంగీకరించినట్లయితే మా విశాఖపట్టణం జిల్లాలోని ప్రజలు ఇప్పుడు పడుచున్నట్లుగా యిబ్బందిపడవలసిన అవసరం ఉండదు. ఈ విషయముల నన్నింటిని మంత్రిగారికి తెలియజేసియున్నాము. వారు దానిపైన ఏ విధమైన చర్య తీసుకొనినట్లు కనపడదు. కంట్రోల్సు ఉంచాలా, తీసివెయ్యాలా అనే విషయము సెంట్రల్ గవర్నమెంటువారి యిష్టానుసారం జరుపవచ్చును. కాని మేము చెప్పిన విధముగా zonal system ను అమలు చేయడం మన ప్రభుత్వంవారి అధికారములకు లోబడినటువంటిదే. అయినప్పటికి ప్రభుత్వంవారు ఈ విధంగా చేయుటకు సిద్ధపడలేనట్లు తెలుస్తోంది. బహుశః Civil Supplies వారి అభిప్రాయ ప్రకారంగా ప్రభుత్వంవారు మా సలహాను అంగీకరించక పోయియుండవచ్చును. Civil Supplies వారు అనేక కారణాలచేత కంట్రోల్సుగాని, రేషనింగుగాని తొలగించుటకు ఒప్పుకొనరు. ఇది అందరకు తెలిసినటువంటిదే. కాబట్టి ప్రజాభిప్రాయాన్ని గమనించి మా జిల్లా Food committee వారు కోరినట్లుగా విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలకు ఒక zone గా ఏర్పాటు చేయవలసినదని కోరుచున్నాను.

" 1947-48, 1948 49 వ సంవత్సరములలో 100 బస్తాల ధాన్యమునకు బియ్యం దిగుబడి 75 బస్తాలవరకు ఉండవలెనని mill owner లకు ఆర్డర్లు యిచ్చియున్నారు కాని ఈ సంవత్సరం 100 బస్తాల ధాన్యానికి 69-70 బస్తాల బియ్యం దిగుబడి ఉండునట్లు చేయమన్నారు. కాని యీ ఆర్డర్సు mill owner లు సరిగా పాటించుటలేదు. ఇదివరలో వలెనే నూటికి 75 బస్తాల దిగుబడే తీయుస్తున్నారు.